విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 17 సెప్టెంబరు, 2024. 4 పేజీలు

తెలంగాణా వరద బాధితులకు మేకపాటి విరాళం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఇటీవల వరదలతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవడంతో వారి సహాయార్థం నెల్లూరు మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్ రెడ్డి 25లక్షలు విరాళం ప్రకటించిన విషయం విధితమే. సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ సీయం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి 25లక్షల చెక్కును అందచేశారు. తీవ్ర వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడిన ప్రజలందరిని ఆదుకునేలా ప్రభుత్వం కృషి చేయాలని, ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు తమ వంతు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ సీయం రేవంత్ రెడ్డి మాజీ ఎంపీ మేకపాటిని ఘనంగా సత్కరించి ఆయన అందచేసిన సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో వరద బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకుంటున్నామని, బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపు కుంటున్నట్లు సీయం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ మేకపాటి వెంట ఆయన తనయుడు మేకపాటి పృధ్విరెడ్డి పాల్గొన్నారు.

బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బాధితులను ఆదుకుంటామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మనుబోలు బీసీ కాలనీలో ఆదివారం రాత్రి వినాయక నిమజ్జనోత్సవం కార్యక్రమంలో బాణాసంచా పేలి బాలుడు మృతి చెందడంతో పాటు సుమారు 30 మందికి తయారైన సంగతి పాఠకులకు విధితమే, ఈ సంఘటన రాయలసీమ బాంబు పేలుడు సంఘటనను తలపించేలా చోటు చేసుకోవడం విశేషం. ఈ క్రమంలో సోమవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి బాధితులను పరామర్శించడం తోపాటు ధ్వంసమైన నాలుగు ఇళ్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వినాయక ని నిమజ్జనోత్సవం లో బానసంచా పేలడం దురదృష్టం అన్నారు. ఈ ప్రమాదంలో బాలాయపల్లి మండలం పిగులాం గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు మహేష్ మృతి చెందడం బాధాకరం అన్నారు. ఆ తల్లిదండ్రుల కడుపుకోత తీర్చలేనిదని విచారం వ్యక్తం చేశారు. బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా భారీ వీరుడు పదార్థాలు ఉత్సవాలలో కాల్చితే ప్రాణ నష్టం ఆస్తి నష్టం కలిగే అవకాశం ఉందని తాను ఎన్నోసార్లు చెప్పానని తన ఎన్నికల ప్రచారంలో కూడా ఇలాంటి ప్రమాదం జరిగింది తన కూడా గాయమైందని తెలిపారు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ తో చర్చించి బాధితులను అన్ని విధాల పదుకొనే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. బాధితుల ఇంటింటా తిరిగి ప్రతి ఒక్కరికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు మధు నాయుడు, కృష్ణ నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి ,పి రామకృష్ణయ్య, వెందోటి భాస్కర్ రెడ్డి, చల్ల గిరి ప్రసాద్, సాని వెంకట రమణయ్య, రమేష్ రెడ్డి, సూరిశెట్టి నాగేశ్వరరావు, సుధీర్ రెడ్డి,రాయపాటి కిరణ్,ఉడత విజయ్, జనసేన నాయకులు సురేష్ నాయుడు, ఉడత రవి, ఉడత మస్తానయ్య, బండి కట్టి రవి, మండల వ్యాప్తంగా టిడిపి జనసేన బిజెపి నాయకులు, తాహసిల్దార్ సుబ్బయ్య, ఆర్ఐ సుధీర్, వీఆర్వోలు నాగార్జున్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

దళిత యువకులను కొట్టిన పోలీసులపై కేసు నమోదు చేయాలి

: బాధితకుటుంబ సభ్యుల ఆవేదన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ముత్తుకూరు మండలంలో దళిత కులానికి సంబంధించిన తమ కుటుంబ సభ్యులను అమానుషంగా కొట్టిన పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని పలువురు బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమ ముత్తుకూరు దళిత ఎస్సి కులానికి చెందిన వారన్నారు. విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదంలో తమ కుటుంబ సభ్యులైన హరీష్,సందీప్ తో పాటు నలుగురిపై ముత్తుకూరు ఎస్ఐ విశ్వనాథరెడ్డి కానిస్టేబుల్ సుమన్ లు దారుణంగా కొట్టారన్నారు. ముత్తుకూరు, వెంకటాచలం పోలీస్ స్టేషన్లో నిర్బంధం చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. దళిత నేత అంటూ చాట్ల వెంకటసుబ్బయ్య ఊసరవెల్లి రంగులు మార్చినట్లు పార్టీలు మార్చారని విమర్శించారు. దళితులకు అన్యాయం జరిగితే ప్రశ్నించాల్సింది పోయి,తప్పు చేసిన వారికి వత్తాసు పలికేలా వెంకటసుబ్బయ్య ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దళితులపై జరిగిన దాడిని తెలుసుకొని పరామర్శించేందుకు వెళ్లిన దళిత నాయకులైన కొప్పోలు రఘు, వదనాల వెంకట రమణను తప్పుపట్టే అర్హత ఈయనకు లేదని విమర్శించారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ ను కలిసి ముత్తుకూరు వెంకటాచలం పోలీస్ స్టేషన్ లో సిఐ, ఎస్ఐ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంట్లో ఉన్న తమ కుటుంబ సభ్యులకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాధిత మహిళ కుటుంబ సభ్యులైన విజయమ్మ, అను, పద్మ, శారద, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

షాది మంజిల్ పనులను పూర్తి చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: గత 10 సంవత్సరాల నుండి పిల్లర్లకే పరిమితమైన వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి నగర్ కు చెందిన షాదీ మంజిల్ పనులను వెంటనే పూర్తి చేయాలి అని సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ షేక్ మున్న మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో నారాయణ చేతుల మీదగా షాదీ మంజిల్ పనులను మొదలుపెట్టారు నారాయణ మినిస్టర్ గా ఉన్నప్పుడు 54 డివిజన్ ప్రజలకు షాదీ మందులు పనులను పూర్తి చేసి అందిస్తామని చెప్పడం జరిగింది కానీ షాది మందిని పూర్తి అవకుండానే టిడిపి ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఐదేళ్లు పూర్తయిన ఆషాది మంజిల్లురించి ఏ ఒక్క నాయకులు పట్టించుకునే దాఖలాలు లేవుకానీ ఎలక్షన్ సమయంలో మాత్రం ప్రతి నాయకుడు 54 డివిజన్కి రావడం అనేక వాగ్దానాలు చేయడం పరిపాటి అయిపోయింది. నెల్లూరులో 54 డివిజన్ పెద్ద సంఖ్యలో ఓట్లు కోసమే ప్రజలని మద్దపెట్టే వాగ్దానాలు చేసి వెళ్లిపోవడం కొత్త ఏమీకాదు. 54 డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీ ఏర్పాటు దాదాపు 35 ఏళ్లు పూర్తి కావస్తున్న ఇక్కడి ప్రజలకు ఒక షాది మంజిల్ కానీ ఒక కమ్యూనిటీ హాల్కానీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ఇక్కడ ఎక్కువ శాతం మైనార్టీలు నివసిస్తున్నారు. మైనార్టీ కుటుంబాలకి ఏదైనా చిన్న పార్టీ ఫంక్షన్ చేసుకోవాలన్న ఒక షాది మందిర్ కూడా కట్టి ఇవ్వకుండా 35 ఏళ్లు పూర్తి అయిన దీన్ని పట్టించుకునే నాధుడే లేదు ఇప్పుడైనా టిడిపి మళ్లీ అధికారంలో వచ్చింది ఇకనైనా నారాయణ దీని గురించి పట్టించుకోని 54.డివిజన్ ప్రజలను గురించి ఆలోచించి షాదీ మజిల్ పనులు చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నెల్లూరు నగర అధ్యక్షులు షేక్ గౌస్ బాషా సిపిఐ 54 డివిజన్ శాఖ కార్యదర్శి సయ్యద్ సర్దార్ సబ్ భాష రియాజ్ కరిముల్లా మస్తాన్ షానవ్వాజ్ సుల్తాన్ కాజా తదితరులు ఉన్నారు.

సోమిరెడ్డిపై మాజీ మంత్రి కాకాణి ఫైర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వరదలు గురించిసర్ అర్డర్ కాటన్లెవల్ లోఖద్దర్ కాటన్గా ఉన్నసోమిరెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం అని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారునెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూపెద్ద శబ్దం వస్తే భయపడే సోమిరెడ్డి వరదలు గురించి మాట్లాడుతున్నాడు. సోమిరెడ్డికి అతి తెలివి ఎక్కువని, చంద్రబాబు విమర్శించినా ఇంకా సిగ్గురాలేదు. పోస్టులు అమ్ముకోవడం, ఇసుకను అమ్ముకోవడం తప్ప ఇంకేమైనా సోమిరెడ్డికి తెలుసా? మంత్రిగా ఉన్న సమయంలో కొట్టుకుపోయిన పంబలేరు బ్రిడ్జిని నిర్మించలేకపోయిన అసమర్థుడు సోమిరెడ్డి అని అన్నారు. నాలుగుసార్లు నియోజకవర్గంలో ఓడిపోయిన సోమిరెడ్డికి జగన్మోహన్రెడ్డిని విమర్శించే స్థాయి లేదు. అభిమానం కొద్ది బోట్లకు రంగులు వేసుకుంటే. అవి వైసీపీ బోట్లు అవుతాయా.? అని అన్నారు. సోమిరెడ్డి చేసే మిషన్లతో చేస్తున్న ఇసుక డ్రెడ్జింగ్ వల్ల సంగం బ్యారేజీకి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.సోమిరెడ్డి బాటిల్ వాటర్ కి ఎక్కువ.. టాప్ వాటర్ కి తక్కువ.. అలాంటి వాళ్ళువరదలు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందిఅ నికాకాని విమర్శించారు

23న బికేఎంయు జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘంజిల్లా జనరల్ బాడీ సమావేశంనెల23 కోవూరులో జరుగుతుందని జిల్లా కార్యదర్శి నంది పోగుల రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ బాడీ సమావేశాలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం 23వ తేదీ కోవూరులో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొంటారు కనుక జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి వ్యవసాయ కార్మికులు ఈ సమావేశానికి హాజరై సమావేశం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండూరు కామేశ్వరరావు, సిపిఐ కోవూరు నియోజకవర్గం కార్యదర్శి మున్వర్ మండల కార్యదర్శి విజయ్ శంకర్ టౌన్ కార్యదర్శి స్దానిక కార్యకర్తలు విజయ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

సిపిఎం వలేటివారిపాలెం, పోకూరు నూతన శాఖా కార్యదర్శులుగా మాదాల రమణయ్య దువ్వూరి.జాన్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం అంక భూపాలపురం గ్రామంలో ఈరోజు సిపిఎం శాఖ మహాసభ ఎం జక్రయ్య అధ్యక్షతన జరిగింది. ఇటీవల న్యూమోనియా వ్యాధితో మరణించిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి సమావేశం సంతాపం తెలిపి జోహార్లు అర్పించింది. అనంతరం సిపిఎం మండల ఇంచార్జ్ జివిబి కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మతోన్మాదులు,కార్పొరేట్లు కలిసి పాలన చేస్తూ భారతదేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు అప్పజెప్పినారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని దివాళా దీయించి రైతాంగాన్ని కూలీలుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. యజమానులు కోసం కార్మిక చట్టాలన్నీ సవరించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారనివిమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఎంతో ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనాలను లేకుండా చేస్తుందనిఅన్నారు.భారత రాజ్యాంగాన్నిపక్కనపెట్టి మనువాదాన్ని అమలు చేస్తూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ సమస్యల పైన ప్రజలను ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రజల మధ్య మత వైష మ్యాలను రెచ్చగొడుతుంది అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను కొనసాగించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులపై వేధింపులకు పాల్పడుతుందని,తక్షణమే ఆపాలని కోరారు. వలేటివారిపాలెం మండల శాఖ కార్యదర్శి మాదాల రమణయ్య మాట్లాడుతూ గత మహాసభ అనంతకాలంలో ఈ మూడేళ్లగా మండలంలో రైతులకు, కార్మికులకు,దళితులకు, పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా సిపిఎం అండగా ఉన్నదని, అనేక ఉద్యమాలు చేసిందనితెలిపారు. సిపిఎం కృషి ఫలితంగానే అంకబోపాలపురంలోని చింత మానుచేను భూములు 90 ఎకరాలు దళితులకు దక్కాయని, దళిత కాలనీకి ఇబ్బందికరమైన డంపింగ్ యార్డ్ నిర్మాణం ఆపగలిగామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో మండలంలో బలమైన ఉద్యమాలను నిర్మించేందుకు కృషి చేస్తామని, సిపిఎం చేసే కృషికి అన్ని తరగతుల ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ శాఖ మహాసభలో వలేటివారిపాలెం పోకూరు శాఖల నూతన కార్యదర్శులుగా మాదాల. రమణయ్య, దువ్వూరి జాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు దువ్వూరి జాన్, సాదు చెన్నకేశవులు, పర్రె. భాస్కర్ రావు,దార్ల మాధవరావు, ఎం లాజరు, ఎం ఆశీర్వాదం, కామినేని బ్రహ్మయ్య,నెలకూరి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వంట మాస్టర్లకు ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తు న్నటువంటి కుక్కుం హెల్పర్ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వబడింది .2024-2025 విద్యా సంవత్సరంలో మధ్యాహ్నం భోజన పథకం గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు సక్రమంగా రుచికరమైనటువంటి భోజనాన్ని అందజేయాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు మరియు మాస్టర్ ట్రైనర్ గా వచ్చినటువంటి ఎస్ నాగమ్మ గారు కూడా హాజరైనారు

రియల్ అక్రమాలపై చర్యలు

కావలి తాసిల్దార్, కమిషనర్ శ్రావణ్ కుమార్‌లు

విశాలాంధ్ర-కావలి: కావలిలో అడ్డగోలుగా సాగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కావలి పురపాలక సంఘ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ మండల తహసిల్దార్ శ్రవణ్ కుమార్ వెల్లడించారు సోమవారం కావలి పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నూడను సైతం మభ్యపరిచి అడ్డగోలుగా రియల్ వ్యాపారం సాగించిన వైనంపై సమగ్ర నివేదికలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సర్వే ప్రక్రియ విస్తృతంగా జరుగుతున్నన్నారు. సర్వే పూర్తికాగానే అక్రమార్కులందరిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇప్పటికే దాదాపుగా 120 ఎకరాల వరకు ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ లేఅౌట్ లో వేసిన వైనంపై నివేదికలను రూపొందించడం పూర్తయింది అన్నారు. అందులో 70 ఎకరాల వరకు కాలవలను తిరిగి తవ్వించి పురపాలక సంఘం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు ఈ విలేకరుల సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారి కొట్టె బాబురావు సర్వేయర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మునగపాటి సుబ్బరాజు ఉత్తరక్రియలు

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలం చిలకలమర్రి గ్రామంలోని సోమవారం మాజీ మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి సుబ్బరాజు ఉత్తర క్రియలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుబ్బరాజు చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మీనాయుడు, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మురళీ కన్నబాబు, తెలుగుదేశం నాయకులు ముద్దులూరు సంజీవరాజు, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నంది మండలం వేణు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దావ పెంచలయ్య, ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగుపల్లి పెంచలరెడ్డి, తెలుగుదేశం నాయకులు మెటుకూరు కృష్ణారెడ్డి పూలు చెల్లి నివాళులర్పించారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజును పరామర్శించి ఎల్లవేళలా టీడీపీపార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సుంకర వెంకటసుబ్బయ్య, జంజం నారాయణ, చల్లా నర్సారెడ్డి, గూడూరు శ్రీకాంత్ రెడ్డి, కత్తి పెంచలయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఉదయగిరి రవి,ఆగ్నేష్ మల్టీపర్పస్ అధినేత కానకాల వెంకటరమణయ్య, ప్రభుత్వ అధికారులు, సుబ్బరాజు అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో వైద్యసేవలు : సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పొదలకూరులోని కెనరా బ్యాంకు వద్ద డాక్టర్స్ క్లినిక్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిమాట్లాడుతూ డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఏర్పాటు చేసిన వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ పద్మావతి, డాక్టర్ తులసీరామ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ నిఖిల్ తేజ, డాక్టర్ ఆదర్శ్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ సుజితను అభినందించి ఈ ప్రాంతంలోని ప్రజలకు స్పెషలిస్టు వైద్యసేవలు అందుబాటులోకి తేవడం ఆనందదాయకంప్రజలకు మెరుగైన సేవలు అందించి మంచిపేరుతెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నా పొదలకూరు ప్రాంత ప్రజలకు ప్రైవేటుతో పాటు ఇప్పటికే సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి గతంలో రూ.3.80 కోట్లతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పుడు మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నాంత్వరలోనే డయాలసిస్ సెంటర్ కూడాఅందుబాటు లోకిరానుంది. అందుబాటులో ఉన్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని సోమిరెడ్డి పొదలకూరు పరిసర ప్రాంతాల ప్రజలను కోరారు.

కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను ప్రభుత్వ స్టాఫ్ నర్సులుగా గుర్తించండి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కావలి ప్రభుత్వ వైద్యశాల లో గత 15 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సులుగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలని కోరుతూ స్టాఫ్ నర్సులు సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

భగవద్గీత సారాంశం అందరికీ తెలియాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: మానవుడికి జీవన ప్రమాణాలను తెలియజేసిన భగవద్గీత లోని సారాంశం ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా తెలియజేయాల్సిన అవసరం ఉందని సాయి కృష్ణ మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు. సోమవారం నెల్లూరు జిల్లా ముత్తుకూర మండల కేంద్రంలో సాయి కృష్ణ మెడిటేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆలయం నుంచి ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీతలోని శ్లోకాలను పాడుకుంటూ మండల కేంద్రంలోని పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. భారతీయుల పవిత్ర గ్రంథం భగవద్గీతలోని విలువైన అంశాలను పాఠ్యాంశాలుగా ప చెప్పాలని ర్యాలీలో గీతా వైభవ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిరమిడ్ ధ్యాన బ్రహ్మశ్రీ నజీర్ భాష మాట్లాడుతూ భారతదేశంలో పవిత్ర గ్రంథం భగవద్గీత లోని విలువైన అంశాలను రాబోయే తరాలకి తెలియజే యాలన్నారు. గీత లోని సారాంశంను పాఠ్యాంశాల ద్వారా పిల్లలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చందా వెంకటస్వామి, బీసీ కాలనీ రత్నం, డాక్యుమెంట్ రైటర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు హైస్కూల్లో నేడు ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు జడ్పీ హైస్కూల్లో మంగళవారం నారాయణ డెంటల్ వారిచే టిడిపి నాయకులు సానే వెంకటరమణయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నారు మండల వ్యాప్తంగా దంత సంబంధిత రోగులు ఉచితంగా ఓపి, పిప్పి పంటికి సిమెంట్ పెట్టుట, గార పట్టిన పంటిని శుభ్రం చేయుట, కదిలే పంటిని పిప్పి పట్టిన పంటిని తొలగించుట పేరుకుట ఉచితంగాచూడబడును. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

ప్రెస్టీజ్ నకిలీ సేఫ్టీ వాల్వ్‌లు, విజిల్స్ స్వాధీనం

Prestige

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ప్రెస్టీజ్ బ్రాండ్ పేరుతో నకిలీ సేఫ్టీ వాల్వ్‌లు, కుక్కర్ విజిల్స్ ను విక్రయించినం దుకు గాను మెసర్స్ శ్రీనివాస హోమ్ అప్లియెన్సెస్ పై భారతదేశ కిచెన్ ఉపకరణాల తయారీ అగ్రగామి అయిన టీటీకే ప్రెస్టీజ్ లిమిటెడ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మెసర్స్ శ్రీనివాస హోమ్ అప్లియెన్సెస్ నకిలీ సేఫ్టీ వాల్వ్‌లు, కుక్కర్ విజిల్స్ విక్రయానికి పాల్పడు తున్నట్లు ఆరోపిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు లోని నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు నమోదైంది. నవ పేట ఇన్స్పెక్టర్ మహమ్మద్ షేక్ అన్వర్ బాషా ఈ విషయంపై విచారణ జరిపారు. మెసర్స్ శ్రీనివాస హోమ్ అప్లియెన్సెస్ నకిలీ సేఫ్టీ వాల్వ్‌లు, కుక్కర్ విజిల్స్ ను ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరులోని వివిధ ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. మొత్తం 900 సేఫ్టీ వాల్వ్‌లు, 144 కుక్కర్ విజిల్స్ ను స్వాధీ నం చేసుకున్నారు. ఇవన్నీ ఈ దుకాణాల్లో ప్రెస్టీజ్ అనే బ్రాండ్ పేరుతో ఉన్నాయి. మెసర్స్ శ్రీనివాస హోమ్ అప్లియెన్సెస్ యజమాని కాలాజీ భరత్ కుమార్ నకిలీ సేఫ్టీ వాల్వ్‌లు కుక్కర్ విజిల్‌ల విక్రయం, పంపిణీ చేసినట్లు పోలీసు అధికారులునిర్ధారించారు. 318(4) బీఎన్ఎస్, 1957 కాపీరైట్చట్టం 63 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది."ప్రెస్టీజ్" బ్రాండ్ పేరు కలిగిన ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులు జాగ్రత్త వహిం చాలని సంస్థ కోరింది.నకిలీ ఉత్పత్తుల విక్రయం, పంపిణీ వినియోగ దారులను తప్పుదారి పట్టించవచ్చు. ప్రామాణికతను నిర్ధారించ డానికి, నకిలీదారులపై చర్య తీసుకోవడాన్ని కంపెనీ ప్రారంభించింది. వినియో గదారులు ప్రత్యేకంగా విశ్వసనీయ ప్లాట్‌ఫామ్‌లు, అధీకృత డీలర్లు లేదా అధికారిక ప్రెస్టీజ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ల నుండి కొనుగోలు చేయాలని సూచించింది.

ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని మసీదులలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు స్థానిక మార్కస్ మసీద్ (చిన్న మసీద్) వేడుకలు మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా హదీస్ చదివి వినిపించారు మత పెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ సల్లల్లాహు సల్లెం జీవితం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవించాలి అన్నారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్

-డంపింగ్ యార్డులో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి పట్టణ శివారులోని విలియమ్స్ పేట (కొట్టాలు) గ్రామం వద్ద డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.అక్కడ పేరుకుపోయిన చెత్త గుట్టలను, అందులోంచి వెలువడుతున్న పొగను పరిశీలించారు. చెత్తను గుట్టలుగా వేయడం వల్ల కాక పెరిగి పొగ వస్తోందని, తక్షణమే డంపింగ్ యార్డ్‌లో నీటితో ఆ చెత్తను తడపడం వల్ల పొగను చాలావరకు నియంత్రించవచ్చని సూచించారు. ప్రజలు డంపింగ్ యార్డ్‌నుంచి ఇబ్బందులు పడకుండా తీసుకోవా ల్సిన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. డంపింగ్ యార్డ్‌లో పచ్చదనం పెంపొందించేలా పెద్దఎత్తున మొక్కలు నాటడంతోపాటు దుర్గంధాన్ని చాలావరకు తగ్గించామని చెప్పారు. డంపింగ్ యార్డ్‌ను తొందరలోనే ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. పొగ వల్ల పరిసరాల్లోని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు నీటిని చల్లాలని సూచించారు.

పెంచలకోనలో తోరణ ధ్వజకుంభారాధన, విశేష హోమాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు జరుగుతు న్న పవిత్రోత్సవాల సందర్భంగా సో మవారం శ్రీవార్లకు ఉదయం వేద, దివ్య ప్రబంధ పారాయణం ప్రారంభము, ద్వారతోరణ ధ్వజకుంభారాధ న,మహా కుంభారధన, చక్రజ్జ మండల, అగ్ని ప్రతిష్ఠ, విశేష హోమాదులు,శ్రీ వార్లకు స్నపన తిరుమంజనం, ప్రాయశ్చిత్త హోమం, శ్రీ వార్లకు పవిత్రముల సమర్పణ, నివేదన - శాత్తుమురై , సాయంత్రం చతుస్థానార్చన వేద, దివ్య ప్రబంధ పారాయణ విశేష హోమము, తిరుచ్చి ఉత్సవం, నివేదన శాత్తు మురై, కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణలతో అత్యంత వైభవముగా ఆలయ ఉపకమిషనారు మరియు కార్యనిర్వహణాధికారి కె.విజయసాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

దంత వైద్యశాల ప్రారంభించిన అజీజ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : అనీస్,రాహెల్ ఇద్దరు ఎండీఎస్ పూర్తి చేసి దంత వైద్యంలో నైపుణ్యం పొంది ఉన్నారు. కార్పొరేట్ వైద్యశాలల్లో ఉండాల్సిన లేటెస్ట్ ఎక్విప్మెంట్‌ను నెల్లూరుకు తెచ్చారు. నెల్లూరు ప్రజలకు మరిన్ని సేవలు చేయాలి అని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్ నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో జీపీఆర్ కళ్యాణ మండపం వద్ద నూతనంగా ప్రారంభించిన డాక్టర్ అమీన్స్ నేషనల్ డెంటల్ హాస్పిటల్ నుప్రారంభించారు. ఈసందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి నెల్లూరు ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతో నూతన దంత వైద్యశాలను ప్రారంభించారు. భార్యాభర్తలు అనీస్, రాహెల్ ఇద్దరూ ఎండీఎస్ పూర్తి చేసి పలు రకాల దంత వైద్యాల్లో నైపుణ్యం పొంది ఉన్నారు.

ఘనంగా మీలా డినబి వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల వ్యాప్తంగా మీలాదున్నబి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు మసీదుల్లో తెల్లవాధులు జాగారం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదుల్లో మత పెద్దలు ఖురాన్ పఠనం చేశారు. ఈ సందర్భంగా మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం ప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా తమ మొక్కులను తీర్చుకున్నారు. మసీదుల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

గో ప్రదక్షణతో శ్రీకరం శుభకరం శ్రేయస్కరం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగరంలో పాత మున్సిపల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగా హిందూ సాంప్రదాయ పద్ధతిలో పాత మున్సిపల్ భవన నిర్మాణ ప్రాంగణంలో గోవుతో ప్రదక్షిణలు చేయించి ప్రత్యేకగో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గోవు సకలదేవతా స్వరూపంగా చెప్పబడిందన్నారు. గోవుతో పాటే సమస్త దేవతలు వస్తారని శాస్త్రం చెబుతోందన్నారు. అందువలన నిర్మాణ ప్రాంగణంలో గోవును తిప్పటం అనేది శుభసూచకంగా విశ్వసిస్తుంటారని చెప్పారు. గోవు మూత్రం, పేడ వేసినట్లయితే మరింత శుభకరంగా భావిస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేలంలో గణేష్ లడ్డు 20,500

విశాలాంధ్ర- నెల్లూరు : కోవూరు మండలంలోని పెద్దపడుగుపాడులో రామాలయం సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి గత తొమ్మిది రోజులుగా నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం లడ్డు వేలం నిర్వహించారు. గణేష్ లడ్డును పెద్ద పడుగు పాడుకు చెందిన గొల్లప్రోలు రాజేష్ యాదవ్ 20,500 రూపాయలకు దక్కించుకున్నారు.వినాయకునితో పాటు నిత్యం పూజలు అందుకున్న లడ్డును పొందడం ఆనందంగా ఉందని ఆయన ఈసందర్భంగా తెలియజేశారు.

మాజీ ఎంపీపీ మృతి బాధాకరం: గద్దె రామకృష్ణ

విశాలాంధ్ర-కొండాపురం: మాజీ ఎంపీపీ ఎర్ర కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందటం చాలా బాధాకరమని ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే కాంతమ్మ మండల టీడీపీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ పోలినేని చిన మాలకొండయ్య సోదరిగా అందరికీ సుపరిచితురాలు. కాంతమ్మ తనయుడు నర్రా శివన్నారాయణ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత నాయకునిగా పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. 2001 నుంచి 2005 వరకు కొండాపురం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) పని చేసిన కాంతమ్మ అప్పటి కొండాపురం జడ్పీటీసీ (జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు)గా ఉన్న బీద రవిచంద్రతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో మండల అభివృద్ధిలో చాలా క్రియాశీలకంగా పనిచేశారు .కాంతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, శివన్నారాయణకి, నర్రా పోలినేని వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

గణనాథునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా పట్టణంలోని ముదిరాజ్ పాలెంలో స్థానిక మత్స్యకారులు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా మంత్ర శ్లోకం చదువుతూ గణనాథునికి పూజలు చేసారు. తారతమ్యం భేదాలు ఇసుమంత కూడా లేని యువ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బడుగుల బంధువులా మత్స్యకారులతో కలిసి కూర్చుని పూజలు చేపట్టారు. పదవిలో ఉన్నాననే దర్పం చూపక పేదల ఇంట్లో మనిషిలా నేలపై కూర్చున్న ఎమ్మెల్యేను చూసి స్థానికులు ఆశ్చర్య వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరినీ ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి పూజా కార్యక్రమం వద్దకు స్వాగతం పలికారు. పూజ అనంతరం విగ్రహ కమిటీ యువకులు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ పాలెంలోని గణపతి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

గణపతి విగ్రహం వద్ద అన్నదానం

విశాలాంధ్ర-ముత్తుకూరు: బ్రహ్మదేవి గమ్మల పాలెం దగ్గర ఏర్పాటుచేసిన వినాయకుడికి ఉభయకర్తగా వ్యవహరించిన తిరపతి పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ దంపతులు కొత్తపల్లి బ్రదర్స్ ఈ కార్యక్రమం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ని ప్రజలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండలం మాజీ ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకట విష్ణువర్ధన్ రావు, బ్రహ్మదేవి హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మహేష్ , కలికి మధుసూదన్ రెడ్డి, బొప్పేపల్లి అంకయ్య వెంకట రమణయ్య దయాకర్ దాసరి శ్రీనివాసులు సుబ్బ రామిరెడ్డి బద్రి షేక్ మౌలాలి మారు బోయిన ప్రసాద్ ఉప్పల ప్రసాద్ ఉప్పల హరి గౌడ్ యువత నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఇంటూరికి ధన్యవాదాలు తెలిపిన బంగారు వ్యాపారస్తులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఇటీవల కందుకూరు పెద్ద బజారులో ఉన్న గాయత్రి జ్యూయలరీలో జరిగిన దొంగతనంలో దొంగలను 24 గంటల్లోపు అరెస్టు చేయటంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కందుకూరు ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ తరపున బంగారు వ్యాపారస్తులు ఎమ్మెల్యే నాగేశ్వరరావుని కలిసి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వ్యాపారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి బంగారు వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా అది తన సొంత కష్టంలా భావించి అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు.వ్యాపారస్తులందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని విలువైన వస్తువుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు..ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు,ప్రధాన కార్యదర్శి తుమ్మపూడి సురేష్, కోశాధికారి కాకుమాని బ్రహ్మయ్య, ఆర్యవైశ్య నాయ కులు మురారిశెట్టి సుధీర్, కోట కిషోర్,వేములు సుకుమార్ గుప్తా,అనుమాల శెట్టి శ్రీకాంత్, కాకుమాని ప్రవీణ్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, చేగు శేషారావు, ఇడవలపాటి, సునీల్,ఇస్కాల ప్రతాప్,అరికట్ల ప్రసాద్, కోట సురేష్,వేములు పార్థు, గుర్రం మధు, కోట సుబ్బారావు పాల్గొన్నారు.

వింజమూరులో అప్పస్మా ఆధ్వర్యంలో టీచర్స్ డే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లా వింజమూ రు లోఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్,ఉపాధ్యాయఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లుహాజరైనారు.ఉపాధ్యాయులను సత్కరించిమోమెంటోలు అందజేశారు. అనంతరం అపుస్మా నేతలు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వింజమూరు లో అపుస్మా నిర్వహిస్తున్న టీచర్స్ డే వేడుకలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్స్ అన్నింటిని ఏక తాటిపై నడిపిస్తూ స్కూళ్ళ కు ఎలాంటి సమస్య వచ్చిన అప్పస్మా అండగా నిలబడడం అభినందనీయమన్నారు వింజమూరు అప్పుస్మాకు ప్రత్యేక గుర్తింపు ఉందని అందుకే రాష్ట్రస్థాయిలో వింజమూరు అపుస్మాకు ప్రత్యేక బాధ్యతలుఅప్పగించారని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటూ అప్పస్మా ప్రజలకు ప్రభుత్వాలకు కూడా అండగాతన సేవలు అందిస్తుం దంటం అభినందనీయమన్నారు. ప్రైవేటు పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని వారు తెలిపారు.

రోడ్డును ఆక్రమించిన షెడ్ల కూల్చివేత

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం : బుచ్చి నగర పంచాయితీ పరిధిలో ఉన్న రహదారుల ఆక్రమణల తొలగింపునకు నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పూనుకున్నారు. చెన్నూరు రోడ్డు 02 వ వార్డు హరిజన వాడ ట్యాంకు పక్కన రోడ్డు మార్జన్ ఆక్రమించి నిర్మించిన ఇంటిని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందితో అడ్డుకున్నారు. నిర్మాణ సామాగ్రి రేకులు మున్సిపల్ వెహికల్స్ పార్కింగ్ యార్డ్ కి తరలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు యేటా పుట్టుకొస్తున్నా యన్నారు. నగర పంచాయతీ పరిధిలో రహదారులను, డ్రైనేజీ, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తూ వెలిసిన నిర్మాణా లను ఎలాంటి వివక్ష లేకుండా తొలగిస్తాం అన్నారు. రోడ్లకు ఇరువైపులా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుండటంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే రోడ్డు ఇరువైపులా షాపుల ముందు ఆక్రమిత షెడ్లను కూల్చి వేస్తామన్నారు. త్వరలోనే నగరంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి ఆక్రమణ స్థలాలపై నోటీసులు జారీ చేసి, స్పందన లేని పక్షంలో తొలగిస్తాం. అని అన్నారు.

డ్రాగన్ ఫ్రూట్,ప్యాషన్ ఫ్రూట్ సాగు పరిశీలించినఉద్యానవన డైరెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : డ్రాగన్ ఫ్రూట్, ప్యాషన్ ఫ్రూట్ సాగు విధానాన్ని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు పరిశీలిం చారు. ఆదివారం నెల్లూరు రూరల్ మండలం చింతా రెడ్డి పాలెం గ్రామంలో ధనుంజయ రెడ్డికి చెందిన రైతు పొలంలో వినూత్నంగా సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, ప్యాషన్ ఫ్రూట్ పంటను ఆయన పరిశీలించారు. ఈ క్షేత్రంలో 9.23 ఎకరాల విస్తీర్ణంలో సేంద్రియ విధానంలో ఈ పంటను సాగు చేస్తూ ఎటువంటి మధ్యవర్తులు లేకుండా సొంత అవుట్లెట్ ద్వారా విక్రయించి రైతు లాభాన్ని పొందడం పట్ల రైతును డైరెక్టర్ శ్రీనివాసులు ప్రత్యేకంగాఅభినందించారు. ఈ సాగు విధానం ప్రయోగాత్మకంగా భిన్నమైన రీతిలో అనగా ఒక ఎకరా విస్తీర్ణంలో 7500 మొక్కలను నాటి కలుపు నివారణ ప్రత్యేకించి ట్రాక్టర్ తో సేద్యం చేయుటకు వీలుగా వరుసకు వరుసకు మధ్య దూరం11అడుగులుఉంచినట్లు రైతు చెప్పారు. ఎక్కడా సాగు చేయని విధంగా రాష్ట్రంలో తొలిసారిగా టుటైర్ సిస్టం అవలంబించడం ద్వారా రెట్టింపు ఫల సాయం పొందుతున్నట్లు రైతు వివరించారు. అలాగేరాష్ట్రంలోనే తొలిసారిగా ప్యాషన్ ఫ్రూట్ వాణిజ్య సరళ రీతిలో సాగు చేపట్టినట్లు ఆయన చెప్పారు. డ్రాగన్,ప్యాషన్ ఫ్రూట్ ను డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగుచేస్తుండగా, ఉద్యాన శాఖ ద్వారా పంట సాగుకు ఎంఐడిహెచ్ ద్వారా డ్రిప్ ఏపీఎంఐపీ ద్వారా రాయితీకల్పించినట్లురైతు చెప్పారు. ఈ వినూత్న పద్ధతిని సామాన్య,చిన్నతరహా రైతులకు అందించాలనిఈ సందర్భంగాడైరెక్టర్ కే శ్రీనివాసులు రైతును కోరగా, తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. డైరెక్టర్ వెంట ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం వి సుబ్బారెడ్డి, ఏ డి హెచ్ శ్రీకాంత్ రెడ్డి, దీపిక, హెచ్ ఓఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం పాల కేంద్రం వద్ద ఏర్పాటు చేసినటువంటి వినాయకుడు విగ్రహ దాత వలేటి శ్రీధర్ నాయుడు వలేటి మధు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా గుత్తా కొండయ్య గ్రామ పెద్దలు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

బాధితులకు అండగా నిలుస్తాం :మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర -మనుబోలు: బాణాసంచా బాధితులకు ప్రభుత్వంతో మాట్లాడి అండగా నిలుస్తామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం మండల కేంద్రమైన మనుబోలు బిసి కాలనీకి విచ్చేసి పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లను బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తాము ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వంతో మాట్లాడి బాధితులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. బాలుడు మహేష్ ఈ ఘటనలో మృత్యువాత పడడం దురదృష్టకరం అన్నారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దెబ్బతిన్న ఐదు ఇళ్లకు అదేవిధంగా దెబ్బతిన్న పరికరాలకు ఆ కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో మాట్లాడి సాయం అందిస్తాం అన్నారు. సమాచారం తెలుసుకుని స్థానిక పోలీస్ అధికారులతో రాత్రి మాట్లాడా మని వాళ్ళు అప్పటికే ఆ బాలుడిని మెరుగైన కొరకు చెన్నైకి తరలిస్తున్నామని చెప్పడం జరిగిందని తెలిపారు. వినాయకుని నిమజ్జోత్సవంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం నిజంగా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ రాజేశ్వరి, దాసరి భాస్కర్ గౌడ్, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, సాయి మోహన్ రెడ్డి, శశి కుమార్ రెడ్డి, కోటేశ్వరరావు, పెంచలయ్య, కాగితాలపూరు సర్పంచ్ వెంకటరమణయ్య, బందేపల్లి సర్పంచ్ వెంకటరమణయ్య, సురేందర్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, గుండాల ఆదినారాయణ, వినోద్, శ్రీహరి రెడ్డి ,శ్రీనివాసరెడ్డి, ముంగర రవీంద్ర రెడ్డి, కిషోర్ నాయుడు, చెందులూరు శ్రీనివాసులు, దయాకర్, కొమ్మలపూడి సర్పంచ్ వేణుగోపాల్, కసుమూరు పెంచలయ్య, కో ఆప్షన్ సభ్యులు నాగూర్ భాషా, గిద్దండి రమణయ్య వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పైప్ లీకేజ్‌లను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డి పాలెం: బుచ్చి పాత ఊరికి తాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్ లీకేజీ ఏర్పడింది. ఈ మేరకు సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పైప్ లైన్ ను పరిశీలించారు. పైప్ లైన్ లీకేజీ పనులు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత సిబ్బందినీ ఆదేశించారు. అయితే 1970 వ సంవత్సరంలో సిమెంట్ పైప్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని మరమ్మతులు చేపట్టాలనే పైప్ పూర్తిగా తొలగించి మరమ్మతులు చేయాల్సి ఉందని అందులో ఈ పైప్ లైన్లు మలిదేవీ బ్రిడ్జి కి అనుసంధానం చేయడం వల్ల బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిందని పైప్ లైన్లు పూర్తి స్థాయిలో మార్చాలంటే బ్రిడ్జి నిర్మాణం జరిగితేనే సాధ్యమని నగర ప్రజలకు త్రాగునీటి సమస్యలేకుండా తాత్కాలిక మరమ్మతులు చేపడతామని కమిషనర్కు సిబ్బంది వివరించారు. బుధవారం లోపు పనులు పూర్తి చేయాలని తెలియ జేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ పైప్ లైన్ మరమ్మతులు పూర్తయ్యే వరకు నగరవాసులకు ఇబ్బందులు కలుగకుండా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు. ఇంకా ఎవరికైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే మున్సిపల్ సిబ్బందిని సంప్రదిస్తే ట్యాంకర్ల ద్వారా పంపుతామని చెప్పారు. పైప్ లైన్ పనులు బుధవారం పూర్తయ్యే అవకాశం ఉందని, గురువారం నుంచి యథావిధిగా తాగునీటి సరఫరా కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

న్యాయ శాస్త్రంపై అవగాహన పెంచుకోవాలి

లోక్ అదాలత్ కమిటీ సభ్యులు మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకొని న్యాయ శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని శాస్త్రాలతో పాటు న్యాయ శాస్త్రం మీద కూడా అవగాహన పెంచుకొని న్యాయవిద్యను అభ్యసించాలని కోరారు. సాంఘిక ,సామాజిక న్యాయం పొందాలి అంటే సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా జీవిస్తూ న్యాయవ్యవస్థపై విశ్వాసం పెంచుకొని న్యాయాన్ని ధర్మాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. భారతదేశంలో న్యాయ శాస్త్ర కోవిదులు రాజ్యాంగ నిపుణులు మనకు అత్యున్నతమైన న్యాయవ్యవస్థను కల్పించారు. ఆ వ్యవస్థపై అపారమైన నమ్మకాన్ని పెంచుకొని బీద ధనిక సంబంధం లేకుండా అందరికీ సమన్యాయం అందజేయాలని కోరారు. న్యాయవ్యవస్థకు వన్నె తేవాలని న్యాయమూర్తులు న్యాయవాదులను కోరారు.

రామలింగేశ్వరస్వామికి కిరీటాల బహూకరణ

విశాలాంధ్ర-చిత్రగుంట: బోగోలుమండలం విశ్వనాథ రావుపేట రామస్వామి పాలెంలో వేంచేసిఉన్న శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి సోమవారం అదే గ్రామానికి చెందిన విశ్రాంత రైల్వే డ్రైవర్ బివిన్ బాస్ సింగ్ సుమారు పదివేల రూపాయల విలువచేసే పంచలోహ కిరీటాలను బహుకరణ చేశారు. దేవస్థానంలోని జ్ఞాన ప్రసూనాంబ, విఘ్నేశ్వరస్వామి సుబ్రహ్మణ్య స్వామలకు కిరీటాలను బహూకరిం చినట్లు దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర తెలిపాడు.

ఎమ్మెల్యే కప్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈనెల 20,21తేదీల్లో నెల్లూరు ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ (నెల్లూరు రూరల్ ఎం.ఎల్.ఏ. కప్) గా నిర్వహిస్తున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ జిల్లాకార్యదర్శి పుడిఆనంద్ తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో రాష్ట్రం నలుమూలల నుంచి టాప్-8 టీమ్స్ పాల్గొంటున్నా యన్నారు. మొదటిబహుమతి 40,000/-, రెండవ బహుమతి 30,000/-, మూడవ బహుమతి20,000/-, నాల్గవబహుమతి ర10,000/- అలాగే ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు విజేతలకు ట్రోఫీలు అందజేయబడుతా యన్నారు. ఈ టోర్నమెంట్ ప్రక్రియ లీగ్ కమ్నాక్ అవుట్ పద్ధతిలో జరుగుతుందని జిల్లాలోని వాలీబాల్ క్రీడాకారులు క్రీడాసంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి సుధాకర్, వడ్డమూడి రమేష్ చౌదరి, నేషనల్ రిఫరీ జయకర్, వాలీబాల్ కోచ్ సోనిత్, ఉదయ్కుమార్, విజయ్,మల్లి, మహేష్, సీనియర్ వాలీబాల్ ప్లేయర్సంశీ, వర్షిత్, జగదీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరికి చెక్కు అందజేత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావుని సోమవారం క్యాంప్ ఆఫీస్ వద్ద క్లాస్ వన్ కాంట్రాక్టర్ పందలపాడు గ్రామానికి చెందిన రామాల. వెంకట కృష్ణారెడ్డి వరద బాధితులకు సహాయార్థంగా రూ. 50వేల రూపా యలు చెక్కును అందజేశారు. వీరిని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు అభినందించారు.